# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
1 మే 2026


## కోహెడ మండలంలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగాలి

### అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తప్పవు: మంత్రి పొన్నం ప్రభాకర్






**కోహెడ, ఏప్రిల్ 30 (నినాదం) :**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలో 26 ధాన్యం కొనుగోలు కేంద్రాలు (16 ఐకేపీ, 10 పీఏసీఎస్) పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఆన్‌లైన్ విధానంలో వచ్చిన ఇబ్బందుల కారణంగా మళ్లీ ఆఫ్‌లైన్ విధానంలో కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు. మే 2లోపు అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. టర్పాలిన్, లారీ సౌకర్యాలు కల్పించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.వేసవిలో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుండారెడ్డి పల్లి, ఎర్రగుంట పల్లి, శనిగరం, కూరెళ్ల గ్రామాల్లో తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. పాత బావుల పూడికతీత, పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా వంటి శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాలని చెప్పారు.మండలంలో మంజూరైన 506 ఇందిరమ్మ ఇళ్లలో 445 గ్రౌండింగ్ కాగా, ఇప్పటివరకు 76 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. జూన్ నాటికి మొదటి విడత ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం 335 ఎకరాల్లో సాగు జరుగుతున్న ఆయిల్ ఫాం విస్తీర్ణాన్ని పెంచాలని, ప్రతి సర్పంచ్ 50 ఎకరాల లక్ష్యంతో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. మండలంలో 42 పాఠశాలల్లో 2706 మంది విద్యార్థులు ఉన్నారని వెల్లడించారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. విద్యుత్ లూజ్ కేబుల్స్ తొలగించాలని, రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి రూ.25 వేల ప్రోత్సాహకంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ బ్యాంక్ వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.తదుపరి కోహెడలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రైతులకు అండగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని, గ్రామాల్లో తాగునీటి సరఫరా, బడిబాట, వన మహోత్సవం వంటి కార్యక్రమాల్లో సమన్వయం అవసరమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, గోరిట్యాల లక్ష్మణ్, అన్నీ గ్రామల సర్పంచ్లు అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ





**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 30, (నినాదం)**
ఈ ప్రభుత్వం మీది ప్రజల అభివృద్ధి కొరకు ప్రభుత్వం పని చేస్తున్నదని తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబైదుల్లా కొత్వాల్ అన్నారు. గురువారం ఆయన నారాయణ పేటలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 550 కుట్టు మిషన్లు అర్హులైన మహిళలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉబైదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తోందన్నారు. గత రెండేళ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని, రాబోయే మూడు సంవత్సరాల్లో మరిన్ని పథకాలు అమలు చేస్తామని తెలిపారు. పేద ముస్లిం మహిళల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్లు అందజేస్తున్నామని తెలిపారు. ఇంకా మిషన్లు అందని మహిళలకు కూడా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కింద 18 కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో టీఎంఆర్ఈఎస్ పాఠశాలలు విజయవంతంగా నడుస్తున్నాయని, ఇంటర్మీడియట్ ఎస్ఎస్‌సీ ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని అభినందించారు. తమ పిల్లల మంచి భవిష్యత్తు కోసం టీఎంఆర్ఈఎస్ పాఠశాలలు, కళాశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ తరపున విధవ మహిళలు, విడాకులు పొందిన మహిళల కోసం కూడా పథకాలు ప్రారంభించామని, వాటిని వినియోగించుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. తుర్కా కోష ద్వారా రూ.12 కోట్లతో జనరేటర్లు పంపిణీ చేస్తామని తెలిపారు. రేపు ఈ స్కూటర్ ద్వారా 3180 ఇస్తున్నామని,500 మందికి విదేశీ విద్య కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి , మైనారిటీ అధికారి రషీద్ మైనార్టీ డిస్టిక్ ప్రెసిడెంట్ మైముద్ ఖురేషి,మహమ్మద్ గౌస్, సీనియర్ లీడర్ ఖజా సాబ్, దామరగిద్ద మండల సెక్రెటరీ మమ్మద్ ఖాజా, మరికల్ మండల్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ, నారాయణపేట మండల ప్రెసిడెంట్ కుతుబుద్దీన్, దామరగిద్ద మండల్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖదీర్, ధన్వాడ మండల్ ప్రెసిడెంట్ సర్ఫరాజ్ అన్సారి, మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

### రెండవసారి జిల్లా అధ్యక్షులుగా నాశెట్టి సుమన్, సెక్రటరిగా శేఖర్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం)**



నిజామాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులుగా నాశెట్టి సుమన్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నిజామాబాద్ జిల్లా తెలంగాణ నాన్ గెజిటేడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2026-29 కి సంబంధించిన నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. టీఎన్జీవో కేంద్ర సంఘం అదేశాల మేరకు టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా ఎన్నికలను వ్యవసాయ శాఖ రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ వనమాల సుధాకర్ ఎన్నికల అధికారిగా, సహాయక ఎన్నికల అధికారిగా జాఫర్ హుస్సేన్ అధ్వర్యంలో నిర్వహించారు. టీఎన్జీవో నియమావళికి అనుగుణంగా నిర్వహించిన జిల్లా కార్యవర్గం ఎన్నికలలో బాగంగా..జిల్లా అధ్యక్ష,కార్యదర్శుల పదవులతో సహా మిగతా అన్ని పదవులకు గాను సింగిల్ సెట్ నామినేషన్ వచ్చినందున , టీఎన్జీవో జిల్లా సంఘ ఎన్నికలు ఏకగ్రీవం అయినట్టుగా ఎన్నికల అధికారి ఫలితాలను వెల్లడించారు. గురువారం టిఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి,టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ఏకగ్రీవంగా ఎన్నికైన టీఎన్జీవో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులకు కార్యవర్గ సభ్యులకు పూలమాలవేసి అభినందించి ఎన్నికల ఫలితాల ఉత్తర్వులను అందజేశారు. ఈ సంధర్భంగా ముత్యాల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఐక్యతకు మారుపేరు టీఎన్జీవో అన్నట్టుగా టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతోపాటు కార్యవర్గ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి ఏకగ్రీవానికి సహకరించిన ప్రతి కార్యవర్గ సభ్యులకు, కౌన్సిల్ సభ్యులకు పేరుపేరున ఉద్యమాభివందనలు తెలిపారు.నూతనంగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సుమన్, శేఖర్ లు ఉద్యోగులతో మమేకమై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. రాబోవు కాలంలో ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై గౌరవ ఎంప్లాయిస్ జేఏసీ,రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ,టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేని (ముజీబ్) ఆదేశానుసారం నిర్వహించబోయే ఉద్యమ కార్యాచరణను ఉద్యోగులందరూ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యోగుల హక్కుల సాధన కొరకు నిర్వహించే పోరాటాలకు సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం,రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చుకూరి సతీష్,టీఎన్జీవో నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్,మారుతి తదితరులు హజరయ్యారు.



## గ్రామాల్లో విద్య లేకపోతే అభివృద్ధి అసంపూర్ణం

### సంచ్ ప్రెసిడెంట్ భగత్ రెడ్డి

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 30 (నినాదం)**
గ్రామాల్లో విద్య లేకపోతే అభివృద్ధి అసంపూర్ణంగా ఉంటుందని సంచ్ ప్రెసిడెంట్ భగత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అయిజ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ బ్రహ్మంగారి ఆలయంలో ఏకల్ అభియాన్ మాస వర్గ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన ఆచార్యులు, మాతలను ఉద్దేశించి మాట్లాడుతూ,ఏకల్ విద్యాలయాలను నడపడం చాలా ఆనందంగా ఉంది. ఇది కేవలం చదువు కాదు, దేశం మరియు సమాజం కోసం చేస్తున్న గొప్ప సేవ అని అన్నారు.ప్రతి గ్రామంలో ఏకల్ విద్యాలయాలు నడపడం వల్ల పిల్లల్లో చదువుపై ఆసక్తి, సృజనాత్మకత, మంచి విలువలు పెరుగుతాయని తెలిపారు.ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేసి, ఆచార్యులు, మాతలు, యువత కలిసి పనిచేస్తే విద్య మరింత మందికి చేరుతుంది అని సూచించారు.ఒక పిల్లవాడు చదవకపోతే అది అతని తప్పు కాదు, అది మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు.తల్లిదండ్రులు పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపాలని, యువత వాలంటీర్లుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మాటలు మాత్రమే కాకుండా, ప్రతి గ్రామంలో ప్రతి పిల్లవాడికి విద్య అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ కలిసి గ్రామాల్లో విద్యా విస్తరణ కోసం కట్టుబడి పనిచేయాలని నిర్ణయించారు. గ్రామం బలపడితేనే దేశం బలపడుతుంది విద్యతోనే మంచి సమాజం నిర్మాణం సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంచల్ ప్రశిక్ష ప్రముఖ్ శరత్ కుమార్, అయిజ సంచ్ ప్రముఖ్ రంగనాథ్, అయిజ సంచ్ సాదక్ సోమేశ్వరమ్మ, ఆచార్యులు మరియు మాతాజీలు పాల్గొన్నారు.

## హక్కింపేట గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభం

**వెల్దుర్తి, ఏప్రిల్ 30 (నినాదం)**
నేటి నుండి వడ్లోని కుంటలో ఉపాధి హామీ పథకం లో భాగంగా ఉపాధి పనులు జరుగుతాయి, అని అక్కింపేట కార్యదర్శి, అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పూడిక తీత పని ప్రారంభించబడును. జాబ్ కార్డు, ఉన్న ప్రతి ఒక్కరు, ఉదయం 7 గంటలలోపు పని ప్రదేశానికి ఉపాధి కూలీలు రాగలరు అని హాకింపెట కార్యదర్శి ప్రణీత్ రెడ్డి పేర్కొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో ఆదర్శ పాఠశాల ప్రభంజనం




**ఆర్మూర్, ఏప్రిల్ 30 (నినాదం)**
ఆదర్శ పాఠశాల జక్రాన్ పల్లి లో చదువుతున్న విద్యార్థులు జీ.శ్రావ్య, కె నిత్య, ఈ. సాయి వర్షిణి, నిహారికలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి, రవిరాజ్, కంచరి రవి కుమార్, సత్యం, నజీర్, గ్రీష్మ, మురళీధర్, వివేక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇటీవల ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. జి శ్రావ్య 569/600 తో మండలంలో మూడో స్థానం రావడం జరిగింది. మొత్తం 91 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 91 మంది ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 64 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ప్రోత్సహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు జరిగిన సన్మానంతో పాటు వారిని కూడా ఘనంగా సత్కరించారు.పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముప్కాల్లో బస్ స్టాప్ షెడ్డు నిర్మాణం విషయంలో ఉద్రిక్తత

### ప్రయాణికుల సౌకర్యార్థం కోసమే స్వచ్ఛందంగా బస్ స్టాప్ ఏర్పాటు చేస్తున్నాం

**అనుమతి లేదంటూ పోలీసులకు సమాచారం ఇచ్చి అడ్డుకున్న నాయకులు**

**పోలీస్ -గ్రామస్తుల ఉద్రిక్తల మధ్య బస్టాప్ షెడ్ నిర్మాణం పూర్తి చేసిన మహిళలు, గ్రామస్తులు**





**ఆర్మూర్, ఏప్రిల్ 30 (నినాదం):**
బాల్కొండ నియోజకవర్గంలో గల ముప్కల్ మండల కేంద్రంలో మండలం ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటివరకు అటు ప్రభుత్వం గాని, ఇటు ఆర్టీసీ అధికారులు కానీ ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయకపోవడంతో, ఎట్టకేలకు ముప్కల్ మండల ప్రజలు తీవ్రమైన ఎండలు కొడుతున్న నేపథ్యంలో, ఎండలకు తట్టుకోలేకపోతున్నారని, వర్షాకాలంలో వర్షంలో ప్రయాణికులు తడవలసి వస్తుందని, చివరికి గ్రామస్తులు ప్రయాణికులకు, లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రస్తుతానికి బస్టాండ్ నిర్మాణానికి గురువారం రోజున ఒక మంచి నిర్ణయం తీసుకొని శ్రీకారం శ్రీకారం చుట్టి, బస్టాండ్ షెడ్డు నిర్మాణానికి ప్రతి ఒక్కరు, ఇంటికొకరు బస్టాండ్ షెడ్డు నిర్మాణం పనులను స్వచ్ఛందంగా చేపట్టుకోవాలని తీర్మానం చేయడంతో, బస్టాండ్ షెడ్ నిర్మాణం పనులను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు స్వచ్ఛందంగా బస్టాండ్ షెడ్ నిర్మాణం పనులను చేపట్టారు. దీంతో అదే గ్రామానికి చెందిన ఒకరిద్దరు నాయకులు, అనుమతి లేకుండా బస్టాండ్ షెడ్ నిర్మాణం పనులను కొనసాగిస్తున్నారని అధికారులకు సమాచారం ఇవ్వడంతో, పోలీస్ అధికారులు ప్రాంతంలో చేపడుతున్న పనుల వద్దకు వచ్చి, అనుమతి బస్టాండ్ షెడ్ నిర్మాణానికి లేదని, పనులు కొనసాగించవద్దని పోలీసులు అడ్డుకోవడం జరిగింది. దీంతో గ్రామస్తులు గతంలో ఇదే ప్రాంతంలో బస్టాండ్ కోసం షెడ్డు ఉండేదని, రోడ్డు డివైడర్ లో భాగంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు బస్టాండ్ షెడ్యూల్ తొలగించారని గ్రామస్తులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు గ్రామస్తుల మధ్య వాగ్వి వాగ్వివాదంతో పాటు ఉద్రేకత నెలకుంది. గ్రామంలో ప్రజల, ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రయాణికుల అవసరాల కోసమే బస్టాండ్ చెడును తిరిగి నిర్మించడం జరుగుతుందని, మహిళలు, గ్రామస్తులు పోలీసులకు విన్నవించారు. దీంతో గ్రామ ప్రజలు రెచ్చిపోయి పోలీసుల ముందే బస్టాండ్ నిర్మాణం పనులను, చర్చలు గ్రామస్తులతో పోలీసులు, ఇతర శాఖ అధికారులు చర్చలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు బస్టాండ్ నిర్మాణం పనులను పూర్తి చేశారు. ఒకవేళ పోలీసులు గానీ, చాలా శాఖ అధికారులు గాని,గతంలో చెడు తొలగించిన మాదిరిగా మళ్లీ తొలగించే ప్రయత్నం చేస్తే ఇక్కడే బైఠాయించి ఎన్ని రోజులైనా నిరాహార దీక్షలు కొనసాగిస్తామని, మహిళలు, గ్రామస్తులు అధికారులకు సూచించారు. ఒకవేళ బస్టాండ్ తొలగింపుకు నాయకులు గాని, ప్రజా ప్రతినిధులు గాని వచ్చి వద్దన్నప్పటికీ, లేదా అధికారులతో పైరవులు చేసి తొలగిస్తే చూస్తూ ఊరుకోమని బస్టాండ్ నిర్మాణాన్ని కాపాడుకోవడానికి నిరంతరం ఉద్యమమైన చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామ మహిళలు, గ్రామ యువకులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు హెచ్చరిస్తూ పేర్కొన్నారు.

## పిఎండిడికేవైలో జోగులాంబ గద్వాల జిల్లా ముందుండాలి



**గద్వాల బ్యూరో ఏప్రిల్ 30 (నినాదం )**
కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎండీడీకేవై లో జోగులాంబ గద్వాల జిల్లా ముందుండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పిఎండిడికేవై (ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన) అమలుపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. డేటా ఆధారిత పాలన ద్వారా జిల్లాలో అభివృద్ధిని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి శాఖ తమ పనితీరును ఖచ్చితమైన సంఖ్యలతో ప్రతిబింబిస్తూ, లక్ష్యాలు మరియు సాధించిన ఫలితాలను సరిగ్గా నిర్దేశిత పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. "సున్నా" నమోదు చేయకుండా, చేసిన ప్రతి పనిని డేటాలో చూపించాలని, చిన్న పురోగతినైనా నమోదు చేయడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గత సంవత్సరంతో పోల్చి ప్రస్తుత పురోగతిని చూపించడం ద్వారా పనితీరు మెరుగవుతుందని, ప్రతి నెల సమీక్ష ద్వారా డేటాను సరిచేసుకుంటే నివేదికలు మరింత నాణ్యతగా ఉంటాయని పేర్కొన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, పథకం సూచికలను సక్రమంగా అమలు చేస్తే, ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత సమర్ధవంతంగా చేరుతాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, డిఆర్డిఓ ముషాహిదా బేగం, పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి, జిల్లా ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రావు, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


## పండ్లు, కూరగాయలు, పూలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీలు

### భీంగల్ మండల ఉద్యానవన శాఖ అధికారి రోహిత్ వెల్లడి



**ఆర్మూర్, ఏప్రిల్ 30 (నినాదం):**
బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో రైతులు సాగు చేస్తున్న మామిడి తోటలు, పూల తోటలను, కూరగాయల తోటలను క్షేత్ర స్థాయిలో మండల ఉద్యానవన శాఖ అధికారి రోహిత్ సందర్శించి పరిశీలించి, అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు అధిక దిగుబడులు, గిట్టుబాటు ధరలు, పొందేందుకు, రైతులు మరింత అభివృద్ధి బాటలో ముందుకు సాగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కూరగాయలు, పండ్లు, పూలు ఇతరత్రా పంటల సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సాగు చేసే పంటలకు ప్రభుత్వం రైతులకు సబ్సిడీ అందిస్తుందని, అంతేకాకుండా డ్రిప్ సిస్టం సౌకర్యం కల్పిస్తుందని, రైతులు ప్రభుత్వం కల్పించే ఇట్టి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని భీంగల్ మండల ఉద్యానవన శాఖ అధికారి రోహిత్ రైతులకు క్షుణంగా అవగాహన కల్పిస్తూ చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు, పాల్గొన్నారు.







## కుట్టుమిషన్ల పంపిణీలో మేరు కుల మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి కులాల మహిళలకు వంద శాతం సబ్సిడీ ద్వారా అందించే కుట్టుమిషన్లను కుల వృత్తిపై ఆధారపడిన మేర కుల మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు జిల్లా మేరు కుల సంఘం నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా నూతనంగా ప్రారంభిస్తున్న పథకంలో బీసీ మహిళలకు అందించే కుట్టుమిషన్లలో తమ వృత్తిపై ఆధారపడిన వారికి కుట్టు మిషన్లు అందించాలని కోరగా మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అలాగే బీసీ సంక్షేమాధికారికి సైతం మేర కులస్తుల మహిళలు తమ జీవన ఆధారమైన టైలరింగ్ పని చేసే వారికి కుట్టు మిషన్లు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా అధ్యక్షులు సోమ హన్మంత్ రావు, ఉపాధ్యక్షులు కొట్టూరు చంద్రకాంత్, నగర అధ్యక్షులు వెన్ను దేవానంద్, ఉపాధ్యక్షులు పుట్టాకోట పాండు, ప్రధాన కార్యదర్శి దర్బస్తూ గంగాధర్, సంయుక్త కార్యదర్శి తాళ్ల శివకుమార్, , నాయకులు పోల్కం గంగాకిషన్, ఎన్ను సుదర్శన్, శ్రీరామ్ సందీప్, కొట్టూర్ శ్రీనివాస్, రుద్రంగి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## సెలవుల్లో యోగా నేర్చుకోవాలి

### భారత స్వాభిమాన్ ట్రస్టు యోగా శిబిరంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం) :**
ప్రతి విద్యార్థి వేసవి సెలవులను వృధా చేయకుండా యోగాను నేర్చుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని హరిచరణ్ పాఠశాలలో ఉచిత ధ్యాన, యోగా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యోగా చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక, శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. ధ్యానం, సూర్య నమస్కారం నిత్య జీవనంలో భాగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత జీవన విధానంలో ఒత్తిడిను దూరం చేసుకునేందుకు యోగా సాధన ఎంతగానో దోహదపడుతుందన్నారు. అంతకు ముందు స్వామి డా.పరమార్థ దేవ్ యోగాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ అధ్యక్షుడు సాయన్న, పతంజలి యోగ సమితి అధ్యక్షులు బుచ్చన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇంజనీర్ గంగాధర్, యోగరత్న ప్రభాకర్, పతంజలి యోగ రాష్ట్ర అధ్యక్షుడు శివుడు, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
1 మే
2026

# పదో తరగతి ఫలితాల్లో 'వ్రిహ' స్కూల్ ప్రభంజనం..

100 శాతం ఉత్తీర్ణతతో రికార్డు
టాపర్లకు నగదు పురస్కారాలు అందజేసిన చైర్మన్ జి.టి. విజయ కృష్ణ





**అమీన్‌పూర్,ఏప్రిల్ 30 (నినాదం) :** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని వ్రిహ స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో అద్భుత విజయాలను నమోదు చేసి తన ప్రత్యేకతను చాటుకుంది. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాఠశాల చైర్మన్ జి.టి. విజయ కృష్ణ ఫలితాల వివరాలను వెల్లడించారు.వంద శాతం విజయం: ఈ ఏడాది వ్రిహ స్కూల్ నుండి 32 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలను సాధించడం విశేషం. విద్యార్థుల అంకితభావం, ఉపాధ్యాయుల నిరంతర కృషి వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఈ సందర్భంగా చైర్మన్ పేర్కొన్నారు.ప్రతిభావంతులకు నగదు పురస్కారాలు:
పాఠశాల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు యాజమాన్యం నగదు పురస్కారాలను అందజేసింది. వివరాలు ఇలా ఉన్నాయి :
**ప్రథమ స్థానం:** అక్షిత (588/600) – రూ. 25,000 నగదు బహుమతి
**ద్వితీయ స్థానం:** హాసిని (586 మార్కులు) – – రూ. 15,000 నగదు బహుమతి
తృతీయ స్థానం: శ్రేయ (580 మార్కులు)– రూ. 10,000 నగదు బహుమతి.
**ఘనంగా సన్మానం:** ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం శాలువాలతో ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్. ప్రియబాంధవి, ప్రిన్సిపల్ జి. రాధిక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన నాణ్యమైన విద్యను అందిస్తూ మరిన్ని విజయాలు సాధిస్తామని పాఠశాల బృందం ధీమా వ్యక్తం చేసింది.

# నాగారం ఉన్నత పాఠశాల విద్యార్థుల ఘన విజయం



**కీసర, ఏప్రిల్ 30, (నినాదం) :** కీసర మండలం, నాగారం డివిజన్, పదవ తరగతిలో మొదటి స్థానంలో ప్రణీత్ 569, రెండవ స్థానంలో నిహారిక 559 మార్కులు సాధించి నాగారం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఘనతను సాధించారు. వీరి సన్మాన కార్యక్రమం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు పిసి రాములు, అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా నాగారం ఊరులో ఉన్నాం కానీ మండలంలో అత్యధిక మార్కులు సాధించినది మాత్రం గత సంవత్సరం వచ్చిన పాఠశాల ప్రధానోపాధ్యయులు పిసి రాములు, ఉపాధ్యాయుల బృందం కృషితోనే సాధ్యం అయినది అని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మండలంలోనే అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాల, ఉపాధ్యాయులు కష్టపడుతున్నారు, కానీ ఉపాధ్యాయుల కొరత మూలంగా చంద్రారెడ్డి ఔదార్యం చూపించి, ఇద్దరు విద్యా వాలంటీర్లకు 10 వేల చొప్పున చెల్లిస్తున్నారు, అది కొనసాగించ వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకుసన్మానం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు అరవింద్ కుమార్, మాలోత్ నాయక్, వందన, రఘు, గాయత్రీ, సుప్రజ, సంజయ్ రాణి లు, మాజీ కౌన్సిలర్ బి. శ్రీనివాస్ గౌడ్, గ్రామ పెద్దలు నక్కా కిషోర్, రాజు గౌడ్, కిషోర్ చారి, రవీందర్ రెడ్డి, రాకేష్ గౌడ్, రవిబాబులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్‌లో... ఘనంగా 140వ మేడే ఉత్సవాలు

ముఖ్య అతిథిగా అరుణోదయ విమలక్క.



**జవహర్ నగర్, ఏప్రిల్ 30 (నినాదం):** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని, శుక్రవారం జవహర్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 140వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని జవహర్ నగర్ భవనిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్ తెలిపారు . మేడే ఉత్సవ కార్యక్రమాలను ఉదయం 8:00 గంటలకు స్థానిక వి ఆర్ వో ఆఫీస్ ఎదురుగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, ప్రముఖ ప్రజా నాయకులు, కళాకారులు ప్రభుత్వ న్యాయవాదులు పాల్గొంటారని తెలిపారు.జెండా ఆవిష్కరణ అనంతరం కార్మికుల హక్కుల కోసం భారీ సభ మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ప్రధానంగా ఈ క్రింది డిమాండ్లను చర్చిస్తామని తెలిపారు

1. **లేబర్ అడ్డా స్థలం:** కార్మికులు వేచి ఉండటానికి శాశ్వత అడ్డా స్థలం కేటాయింపు.
2. **కూలీ రేట్లు:** ప్రస్తుత ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికుల కూలీ రేట్ల సవరణ.
3. **కార్మిక హక్కులు:** ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు భద్రతపై అవగాహన.

కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలి. ఈ మేడే వేడుకలకు, ర్యాలీకి భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జవహర్ నగర్ ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్ ఒక ప్రకటనలోతెలిపారు.

# లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీకి నూతన కమిటీ ఎన్నిక





**జవహర్‌నగర్, ఏప్రిల్ 30 (నినాదం):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుల పదవీ కాలం ముగియడంతో ఈ ఎన్నికలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులుగా పరాంకుశం లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భాషిపాక మహేందర్, ఉపాధ్యక్షులుగా బాణపురం రవి, బండారు గోపి, ప్రధాన కార్యదర్శిగా గుమ్మడిదల వెంకన్న, కోశాధికారిగా యాట రామకృష్ణ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు సభ్యులు మాట్లాడుతూ, మరో రెండు రోజుల్లో పూర్తి కమిటీని ఏర్పాటు చేసి కాలనీ అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పని చేసి కాలనీ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కె కె చారి, ముఖ్య సలహాదారులు మంద లక్ష్మీనారాయణ, చాట్ల శ్రీశైలం, ముకర రవి, సకినాల రవి, శంకర్, బ్రహ్మం కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన నాయకులు



**అల్వాల్, ఏప్రిల్ 30 (నినాదం) :** వెంకటాపురం డివిజన్భూదేవి నగర్ డివిజన్ లో రాజీవ్ నగర్ కాలనీ వద్ద జరుగుతున్న బాక్స్ డ్రైన్ పనులను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశానుసారం సమీక్షించిన కాంగ్రెస్ నాయకులు. మారుతి నగర్ నుండి సాయి దత్త కాలనీ వరకు బాక్స్ డ్రైన్ పనులు జరుగుతున్నాయని, మధ్యలో రోడ్డు (కటింగ్ )కాలువ కోసం నేలను తవ్వడం కాలువ అడుగు భాగంలో కాంక్రీట్ వేయడం వలన వర్షపు నీరు లేదా మురుగు నీరు సాఫీగా వెళ్లడానికి దోహదపడుతుందని వారు పేర్కొన్నారు..రోడ్డు కటింగ్, బాక్స్ డ్రైన్ పనులను యుద్ధ ప్రాతిపదికన త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ అరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, 194డివిజన్ అధ్యక్షుడు మల్లెల శివ, బాలకృష్ణారెడ్డి ,కే వెంకట్రావు, నిమ్మ అశోక్ రెడ్డి ,టీవీ భాస్కర్, లక్ష్మణ్ రావు ,రాజన్, సదానంద్, కోటేశ్వరరావు, సదానందం ,లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


# డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు



**కీసర, ఏప్రిల్ 30, (నినాదం) :** దమ్మయిగూడలో గత ఆరు రోజులుగా డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ప్రజలు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ,,, గత 20 ఏళ్ల కింద కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కు 350 ఎకరాలు కేటాయించి జవహర్ నగర్, దమ్మాయిగూడ, నాగారం, రాంపల్లి పరిసర ప్రాంతాల ను సర్వ నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు నేను మంత్రిగా ఉన్నన్ని, రోజు డంపింగ్ యార్డ్ నుండి వాసన, మురుగునీరు రాకుండా 150 కోట్లతో క్యాంపింగ్ తో పాటు 500 కోట్లతో పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి కరెంటు ఉత్పత్తి అయ్యేవిధంగా ఏర్పాటు చేశామని, డంపింగ్ యార్డ్ వలన చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సిటీ నుండి వచ్చే చెత్తను నాలుగు దిక్కుల పంపించడానికి అన్ని ఏర్పాట్లు కూడా చేశామని, దానికి సంబంధించి నాలుగు ప్రాంతాలలో నాలుగు డంపింగ్ యార్డులకు స్థలం కూడా గుర్తించామని మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. వాటన్నింటినీ తుంగలో తొక్కి రెండున్నర సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, కోర్టులు కూడా ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన డంపింగ్ యార్డ్ యాజమాన్యం పట్టించుకోకుండా రూల్స్ కు వ్యతిరేకంగా పనిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబును కలిసి డంపింగ్ యార్డ్ వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, మంత్రి కి మెమోరాండం ఇవ్వడానికి వెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇకనుండి ప్రజలకు మద్దతుగా, డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా మా పోరాటం ఉంటుందని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు.

# మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

నూతన కోఆప్షన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు, ఏప్రిల్ 30(నినాదం) :** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల పరిధిలో గురువారం నిర్వహించిన నూతన కోఆప్షన్ సభ్యుల ఎంపిక అనంతరం.. మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో కలిసి నూతనకోఆప్షన్స్ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తమపై నమ్మకంతో కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికకు సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎంతో నమ్మకంతో ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. మున్సిపాలిటీల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రేశం మున్సిపల్ చైర్మన్ ప్రమీల, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్లు హరీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు అంతి రెడ్డి, రామచంద్రా రెడ్డి, వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి ఫలితాలలో నారాయణ ప్రభంజనం



**అల్వాల్, ఏప్రిల్ 30 (నినాదం):** ఎస్ఎస్ సి ఫలితాలలో నారాయణ వెస్ట్ మారేడ్‌పల్లి విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. 2025-26 విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో నారాయణ వెస్ట్ మారేడ్‌పల్లి విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి 100% ఉత్తీర్ణతతో విజయ దుందుభి మ్రోగించారు. ప్రథమ స్థానంలో: 580/600 –సాయి గౌతమ్, పట్నాయక్,ద్వితీయ స్థానంలో: 579/600 – సంజన,?తృతీయ స్థానంలో: 574/600 – మోహిత్ నిలిచారు.ఈ విజయోత్సవ వేడుకలలో ఏటఎం పురుషోత్తమ రెడ్డి, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోలా రవీందర్ ముదిరాజ్ ప్రేరణతో ఈతను ఒక సాధనంగా మార్చుకున్న లిఖిత గౌడ్


ఈత పోటీలలో బంగారు పతకం తో పాటు ముఖ్యమంత్రి కప్పును సాధించిన లిఖిత గౌడ్.
లిఖిత గౌడ్ స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ విధిగా ఈతను నేర్చుకోవాలి: కోలా రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ సూరారం ప్రాంతానికి చెందిన రవికుమార్ గౌడ్ కుమార్తె లిఖిత గౌడ్ సామాజిక సేవా కార్యకర్త పోలా రవీందర్ ముదిరాజ్ ప్రేరణతో ఈతను ఒక సాధనంగా మార్చుకొని అనేక పోటీలలో పాల్గొని బంగారు పతకాలతో సహా పలు పథకాలను సొంతం చేసుకున్నది. 15 సంవత్సరాల వయసు కలిగిన లిఖిత గౌడ్ తన జీవితంలో ఈత ఒక సాధన అనే దృఢ సంకల్పంతో ముందుకు సాగింది. అనేక రాష్ట్రాలలో జరిగిన ఈత పోటీలలో లిఖిత గౌడ్ పాల్గొని బంగారు పతకం, సీఎం కప్ తో పాటు అనేక పథకాలను సొంతం చేసుకోవడంతో సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ తో పాటు పలువురు విద్యాభిమానులు, ఈతపై మక్కువ కలిగిన వారు లిఖిత గౌడను అభినందించారు. లిఖిత గౌడ్ ఏడవ తరగతి వరకు చదివి డైరెక్ట్ గా పదవ తరగతి ప్రైవేట్ గా పరీక్షలు రాసి 600 మార్కులకు గాను 458 మార్కులు సాధించడంతో ఆ అమ్మాయిని ఈతతోపాటు చదువుల సరస్వతిగా అభివర్ణిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోలా రవీందర్ ముదిరాజ్ విద్యార్థులు ఈతను నేర్చుకోవాలని సంకల్పాన్ని ముందుకు తీసుకు వెళుతూ జిల్లా ఉన్నతాధికారులు రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు మంత్రులు స్థానిక ఎమ్మెల్యేలను కలిసి విద్యార్థులకు ఇతను ఒక ప్రత్యేక సాధనంగా నేర్పించాలని వినతి పత్రాలతో పాటు ప్రత్యేకంగా ప్రచారం సైతం నిర్వహించారు. ఇతను నేర్చుకున్న విద్యార్థులకు రెండు మార్కు లు అదనంగా కేటా యించేలా ప్రభుత్వ ప్రత్యేక జీవో తీసుకు రావాలని అనేక వినతులు అందజేసిన ప్రయోజనం లేకుండా పోయింది. లిఖిత గౌడ్ మాత్రం రవీందర్ ముదిరాజ్ ప్రేరణను ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో ఈత నేర్చుకొని అనేక రాష్ట్రాలలో జరిగిన ఈత పోటీల్లో పాల్గొని రవీందర్ ముదిరాజ్ కలను సహకారం చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి ఇవన్నీ తెచ్చిందని రవీందర్ ముదిరాజ్ లిఖిత గౌడ్ ను అభినం దిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ లిఖిత గౌడ్ ను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి ఇతను విధిగా నేర్చుకొని ఈత పోటీలలో తమ సత్తాను చాటాలని సూచించారు. చదువుకు వయస్సుకు ఎటు వంటి సంబంధం లేదని పట్టుదల చదవాలనే సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరు వయసుతో నిమిత్తం లేకుండా ఉన్న చెత్త ఉన్నత చదువులు చదువుకొని ఉత్తీర్ణులు కావాలని ఆయన తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఏప్రిల్ 30 (నినాదం) :** సీఎం రిలీఫ్ ఫండ్ పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజల సంక్షేమానికి కట్టుబడి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న మంచబోల్లారం తుర్కపల్లి ప్రాంతానికి చెందిన గుమ్మ ప్రేమ చరణ్ కు మంజూరైన రూ.1,10,000/- విలువైన ఎల్ ఓ సి పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక పెద్ద ఆదరణగా నిలుస్తుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ పథకం ద్వారా సహాయం అందేలా తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ప్రశాంత్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడి నలుగురు అరెస్ట్

రిమాండ్‌కు తరలించిన సీఐ చరమంద రాజు



**హుజూర్ నగర్ ఏప్రిల్ 30 (నినాదం) :** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో గంజాయి తరలిస్తున్న నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు కిలోన్నర గంజాయితో పాటు ఒక బైక్, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను సీఐ చరమంద రాజు మీడియా ముందు ప్రవేశపెట్టి అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ చర్యల ద్వారా పట్టణంలో మాదకద్రవ్యాలపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల సహకారం అవసరమని పోలీసులు పేర్కొన్నారు.

# నూతన బస్ స్టాప్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌కు వినతి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం):** సూరారం కాలనీ ప్రధాన రహదారిలోని నారాయణ హాస్పిటల్ ఎదురుగా నూతన బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల వినోద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ ఎదురుగా గల ప్రధాన రహదారిపై బస్ స్టాప్, బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయడం హాస్పిటల్ కి వచ్చి, వెళ్లే గర్భిణీ స్త్రీలు, సీనియర్ సిటిజన్స్ కు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వినతిపత్రంలో కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ గర్భిణీలు, వయోవృద్ధులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉండే ఈ బస్సు స్టాప్ ను వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ కుమార్, ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, సత్యనారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, మనీ, సిద్ధి వినాయక నగర్ ఓనర్ అసోసియేషన్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 1 మే 2026


# మృత్యుపాశంలా హోర్డింగ్‌లు

చిన్న వీదురు గాలికే కుప్పకూలిన జీవీ మాల్ భారీ బోర్డు

ఘటనలో ధ్వంసమైన కారు ధ్వంసం!

తృటిలో తప్పిన భారీ ప్రాణనష్టం..

లాభార్జనే ధ్యేయమా? జనం ప్రాణాలంటే లెక్కలేదా ?

అనుమతులు ఎక్కడ? పర్యవేక్షణ ఏది?

కొత్తగూడెంలో హోర్డింగ్‌లపై జనాల ఆగ్రహం







**కొత్తగూడెం, ఏప్రిల్ 30(నినాదం) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో పెను ప్రమాదం తృటిలో తప్పింది. అకస్మాత్తుగా వీచిన గాలివాన బీభత్సానికి స్థానిక జి.వి మాల్‌కు చెందిన ఒక భారీ హోర్డింగ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. నిత్యం జనంతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో, ఆ హోర్డింగ్ కింద పార్క్ చేసి ఉన్న కారుపై పడటంతో వాహనం ధ్వంసమైంది. ప్రమాద సమయంలో కారులో ఎవరూ లేకపోవడం, ఆ దారిలో అప్పుడు ఎవరూ నడుచుకుంటూ వెళ్లకపోవడంతో పెను ప్రాణాపాయం తప్పింది. ఒక్కసారిగా భారీ శబ్దంతో హోర్డింగ్ పడిపోవడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. కాగా సాయంకాల సమయంలో ఎంతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. జిల్లా కేంద్రంలో ఉన్న హోర్డింగ్‌ల నిర్వహణపై ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. లాభార్జనే ధ్యేయంగా ఏర్పాటు చేస్తున్న ఈ హోర్డింగ్‌ల నిర్మాణం పరిశీలన, నిర్వహణపై తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించడం లేదన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

నిర్వహణ లోపమా..?

ఈ ఘటనపై కొత్తగూడెం వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జి.వి మాల్ యాజమాన్యం కేవలం ప్రకటనల ద్వారా కస్టమర్లను ఆకర్షించడం ద్వారా వచ్చే ఆదాయంపై ఉన్న శ్రద్ధ, వాటి నిర్వహణపై చూపడం లేదని విమర్శలు వస్తున్నాయి. హోర్డింగ్ ఏర్పాటుకు ఉపయోగించిన ఇనుప చట్రాలు నాణ్యత లేకపోవడంతో పాటుగా, ఈ హోర్డింగ్‌కు ఆనుకోని నిర్మించిన గోడ సైతం కేవలం నేల మీదనే నిర్మించడం వల్లే స్వల్ప గాలికే అది కూలిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాణ్యత లేని సామగ్రితో, నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి భారీ బోర్డులను రద్దీ ప్రాంతాల మధ్య ఎలా ఏర్పాటు చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు.

అనుమతులపై అనుమానాలు..

చుంచుపల్లి మండలంలో ఇటీవల కాలంలో వెలుస్తున్న భారీ షాపింగ్ మాల్స్, తమ వ్యాపారాల కోసం భారీ హోర్డింగ్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. అయితే, వీటి ఏర్పాటుకు పంచాయతీ అధికారుల నుండి సరైన అనుమతులు ఉన్నాయా? అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఏటా వర్షాకాలం ముందు చేపట్టాల్సిన 'సేఫ్టీ ఆడిట' (భద్రతా తనిఖీలు) నిర్వహించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్ల వైపునకు ప్రమాదకరంగా వేలాడుతున్న బోర్డులపై ఫిర్యాదులు చేసినా యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. విద్యానగర్ పరిసర ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్న మిగిలిన హోర్డింగ్‌లను కూడా వెంటనే తొలగించాలని కోరుతున్నారు. "ప్రకటనల ఆదాయం కంటే ప్రజల ప్రాణాలు ముఖ్యం" అనే విషయాన్ని వ్యాపార సంస్థలు, అధికారులు గుర్తించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో భారీ మల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# శ్రమజీవుల హక్కుల కోసం మే డే స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం కావాలి

టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి



**హుజూర్ నగర్, ఏప్రిల్ 30 (నినాదం) :** శ్రమజీవుల హక్కుల కోసం మే డే స్ఫూర్తితో మరో పోరాటానికి సమైక్యమవ్వాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కార్మికులకు పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్‌లోని రైస్ మిల్లుల పరిశ్రమ ప్రాంతాల్లో కార్మికులతో మాట్లాడిన ఆయన, మే డే ప్రాధాన్యతను వివరించారు. సరిగ్గా 140 సంవత్సరాల క్రితం, 1885లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని విధానం కోసం కార్మికులు చేసిన పోరాటాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ ఉద్యమంలో పలువురు ప్రాణత్యాగాలు చేసినప్పటికీ, కార్మిక హక్కులు సాధించబడ్డాయని తెలిపారు. ప్రస్తుతం కూడా కార్మికులు తమ హక్కుల కోసం రోడ్లెక్కి పోరాటాలు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం మేల్కొనకపోతే, మరింత బానిసత్వంలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గతంలో రాచరిక వ్యవస్థలలో ప్రజలను బానిసలుగా చూసేవారని, ఇష్టానుసారం పని చేయించుకునే పరిస్థితులు ఉండేవని తెలిపారు. ప్రజల తిరుగుబాట్ల వల్లే ప్రభుత్వాలు కార్మిక హక్కులను గుర్తించాల్సి వచ్చిందన్నారు. అయితే, ప్రస్తుత కాలంలో మళ్లీ అలాంటి పరిస్థితులు పునరావృతమవుతున్నాయని ఆయన విమర్శించారు. లాభాల కోసం కార్మికులకు తక్కువ వేతనాలు ఇవ్వడం, నిరసనలు వ్యక్తం చేసినప్పుడు వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. "విభజించి పాలించు" అనే విధానాన్ని అమలు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వాలు పెట్టుబడిదారీ వ్యవస్థకు మద్దతుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో కార్మికుల ఏకత్వమే ప్రధాన శక్తి అని, ఫలితం వచ్చేంత వరకు పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, టి. రాములు, మేస్త్రీలు, పటేల్ గోవిందు, ముఖేష్, రాంబాబు, ఎంకన్న పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

పోల్స్ తరలింపు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుపై అధికారులకు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాలు



**కరీంనగర్, ఏప్రిల్ 30(నినాదం) :** కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. నగరంలో విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చేందుకు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. పెండింగ్‌లో ఉన్న విద్యుత్ స్థంభాల తరలింపు పనులను వెంటనే పూర్తి చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం తగ్గించి విద్యుత్ వినియోగంలో అంతరాయం లేకుండా చూడాలని పేర్కొన్నారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ భవనం, సమగ్ర నియంత్రణ కేంద్రం, కాశ్మీర్ గడ్డ రైతు బజారు ప్రాంతాల్లో విద్యుత్ సదుపాయాలను త్వరగా కల్పించాలన్నారు. అభివృద్ధి పనులకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్థంభాలను తొలగించాలని సూచించారు. చెట్ల కొమ్మలు నరికే సమయంలో ముందస్తు సమాచారం ఇవ్వాలని, వాటిని రోడ్లపై వదిలేయకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పెండింగ్ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ, విద్యుత్ శాఖకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ శ్రామికవర్గ పోరాట దీక్ష మేడే

జంపన్న: ( డెమోక్రటిక్ సోషలిస్ట్)

**వెల్దుర్తి, ఏప్రిల్30 (నినాదం):** వందల సంవత్సరాలుగా ప్రపంచ శ్రామిక ప్రజలు చిందించిన నెత్తుటి త్యాగాల గుర్తుగా అరుణపతాకం రెపరెపలతో ప్రపంచవ్యాప్తంగా సభలు ప్రదర్శనలతో నేడే మేడే. సకల దేశాల జాతుల మతాల కులాల కార్మికులంతా ఒకటేనని ఈ ప్రపంచమే మనదని చాటి చెప్పిన కార్మిక వర్గ అంతర్జాతీయత దినమే మేడే. కష్టాలు, నష్టాలు ఎన్ని ఎదురైనా పోరుబాట వీడేది లేదని ,మృత్యువులో సైతం అరుణ పతాకం జై అంటూ చాటే కార్మిక వర్గపు ఉక్కు సంకల్ప దినమే మేడే . 18వ శతాబ్దం రెండవ అర్థ భాగంలో ఇంగ్లాండ్ కేంద్రంగా యూరప్ అమెరికా లలో సంభవించిన పారిశ్రామిక విప్లవ ఫలితంగా కార్మిక వర్గం పుట్టుక తోనే సంఘటిత సమరశీల పోరాటాలకు నాంది పలికింది. ఆవిరి యంత్రం, జౌళి యంత్రాలు, రైళ్లు, టెలిగ్రాఫ్, మరమగ్గం తదితర అనేక యంత్ర సాధనాలను కనిపెట్టడంతో పారిశ్రామిక విప్లవం జరిగింది .దీని వలన అంతకు ముందు ఉన్న భూస్వామ్య ఉత్పత్తి వ్యవస్థ నిర్మూలించ బడి పెట్టుబడి దారి ఉత్పత్తి వ్యవస్థ అమలులోకి వచ్చింది. కార్మిక వర్గంపై పెట్టుబడిదారీ వర్గ దోపిడి తీవ్రంగా కొనసాగుతున్న కాలంలో కార్మిక వర్గం తమ సమస్యల కోసం సంఘటితంగా పోరాడవలసిన పరిస్థితులు ఏర్పడినాయి. ఈ పరిస్థితుల మధ్య 18– 16 గంటల పని నుండి 8 గంటల పని దినం కోసం కార్మిక వర్గం రక్తతర్పణ చేసిన దినమే మేడేగా ప్రసిద్ధి చెందింది. చరిత్రాత్మక మేడే పోరాటానికి 24 సంవత్సరాల ముందే భారత దేశంలో 8గంటల పని దినం కోసం సమ్మె చేశారు . 1862 ఏప్రిల్ మే నెలలో హౌరా స్టేషన్ కు చెందిన 1200 మంది కార్మికులు భారత దేశంలో రైల్వే ప్రారంభమైన తొమ్మిది సంవత్సరాల్లోనే ఈ సమ్మె చేయడం విశేషము. మొట్టమొదటిసారిగా ఎనిమిది గంటల పని దినం కోసం అమెరికాలో 1884లో ఉద్యమం ప్రారంభమైంది. 1886 మే ఒకటో తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రారంభమైంది. ఈ ఉద్యమానికి కేంద్రంగా ఉన్న చికాగో నగరంలోని కార్మికులు పనులు బందు పెట్టి పెద్ద ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన పై పోలీసులు బల ప్రయోగం అమలు జరిపారు .హే మార్కెట్ వద్ద శాంతియుతంగా సమావేశం జరుపుకుంటున్న కార్మికుల పైన పెట్టుబడిదారుల తొత్తులు కుట్ర పూరితంగా బాంబులు వేయగా ఒక పోలీస్ చనిపో యాడు. అది సాకుగా తీసుకొని పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. అప్పటికే పట్టరాని అగ్రహంతో ఉన్న కార్మికులు పోలీసుల పైన తిరగబడ్డారు. రెండు రోజులపాటు జరిగిన ఘర్షణలో వందలాది కార్మికులు గాయపడగా, ఏడుగురు పోలీసులు, నలుగురు కార్మికులు చనిపోయారు. ఈ ఘటనకు బాధ్యులనే నెపంతో నలుగురు కార్మిక నాయకులైన ఆగస్టు స్పైస్, ఆల్బర్ట్ పర్సన్స్, జార్జ్ ఎంగిల్ లను అమెరికన్ ప్రభుత్వం ఉరితీసింది. చికాగో కార్మికుల రక్తములో ముంచి ఎత్తిన జెండా ప్రపంచ కార్మికుల పోరాట ఎర్రజెండాగా ఆనాటి నుండి స్థిరపడింది. 1888 మే ఒకటో తేదీన తిరిగి సమ్మెల ప్రారంభమయ్యాయి. ఆనాటి నుండి మేడే ఒక అంతర్జాతీయ ఉద్యమంగానే మారిపోయింది.ప్రపంచ కార్మిక వర్గ మార్క్సిస్ట్ టీచర్ ,నాయకుడు కామ్రేడ్ ఎంగెల్స్ నాయకత్వం లోని రెండవ కమ్యునిస్ట్ ఇంటర్నేషనల్ 1890 నుండి మేడే అంతర్జాతీయ దినంగా ప్రకటించింది. ఆరోజు అమెరికా, యూరప్ కార్మిక వర్గం మొట్టమొదటిసారిగా ఒకే సైన్యంగా ఒకే పతాకం క్రింద ఎనిమిది గంటల పని దినం తక్షణ లక్ష్యంతో అమెరికా యూరప్ నగరాలలో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపాయి. 1893లో ఎంగెల్స్ ఆధ్వర్యంలో 2 వ ఇంటర్నేషనల్ సమావేశం 8 గంటల పని దినం కోసం మే డే నాడు జరిగే ప్రదర్శనలు అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యత దినంగా కొనసాగాలని చేసిన తీర్మానము ప్రకారం లక్షలాది కార్మికులు రాజకీయ ప్రదర్శన చేసినారు. 1923 మే మే 1వ తేదీన లేబర్ కిసాన్ పార్టీ నాయకుడు ( ఆ తరువాత కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ) సింగార వేలు ఎర్రజెండాను ఎగరవేయడంతో ఆనాటి నుండి భారతదేశంలో కార్మిక వర్గం మేడేను జరపడం కొనసాగుతూ వస్తున్నది . రష్యాలో మేడే ఉత్సవాల్లో అక్కడి కమ్యునిస్ట్ నాయకులు 8 గంటల డిమాండ్ తో పాటు చిన్న చిన్న ఆర్థిక డిమాండ్ చేర్చడాన్ని లెనిన్ నిరసించినాడు. మేడే రాజకీయ స్వభావాన్ని తక్కువ చేసే ఆర్థిక డిమాండ్ లు చేర్చడాన్ని లెనిన్ వ్యతిరేకించాడు .మేడే సందర్భంగా కార్మిక వర్గం రాజకీయ లక్ష్య సాధన కోసం ప్రతిన పూనాలని చెప్పినాడు. ఆ తర్వాత కాలంలో మే డే అంతర్జాతీయ కార్మిక వర్గానికి కేంద్ర బిందువు అయింది. ఎన్నో రాజకీయ డిమాండ్లు వివిధ సందర్భాల్లో చేర్చబడ్డాయి. అంతర్జాతీయ కార్మిక వర్గ సంఘీ భావం, అందరికీ ఓటు హక్కు, సామ్రాజ్యవాద యుద్ధ వ్యతిరేకత ,వలసవాద అణచివేత వ్యతిరేకత, రాజకీయార్థిక సంఘాలు ఏర్పరచుకునే హక్కు, రాజకీయ ఖైదీల విడుదల వంటివి అనేకం కార్మిక వర్గ రాజకీయ పోరాటాలు కొనసాగించిన చరిత్ర వున్నది. మేడే రాజకీయ చరిత్ర ప్రాముఖ్యత ను రూపుమాపేందుకు అమెరికా బూర్జువా సంస్కరణ వాద అవకాశవాద సంఘ నాయకులు మే డే నాడు ప్రదర్శనలు కాకుండా సెలవు రోజు అయిన ఆదివారం జరపాలని1890 లోనే




నిర్ణయించారు. ఇటువంటి కుట్రతోనే అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ అవకాశవాద నాయకులు మేడేకు ప్రతిగా సెప్టెంబర్ ఒకటిని లేబర్ డే గా నిర్ణయించారు. అమెరికన్ ప్రభుత్వం కుట్రపూరితంగా మే మొదటి తేదీని బాలల ఆరోగ్య దినంగా ప్రకటించింది . భారతదేశంలో మతోన్మాద అనుబంధ కార్మిక సంఘం అయిన భారతీయ మజ్దూర్ సంఘ్ మేడేని గుర్తించకుండా విశ్వకర్మ దినం జరుపుతున్నారు. మే డేకు ఉన్న వర్గ స్వభావాన్ని మొద్దు బార్చడానికి మేడే రాజకీయ స్వభావాన్ని దెబ్బతీయడానికి ప్రభుత్వాలు వివిధ సంస్కరణ వాద అవకాశ వాద ట్రేడ్ యూనియన్ లు మేడేను రికార్డింగ్ డ్యాన్సులతో పండుగలుగా జరుపుతున్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన మే నెల మొదటి రోజున ప్రపంచ కార్మిక వర్గం కమ్యూనిస్టు పార్టీలు అంతర్జాతీయ కార్మిక పోరాట దినోత్సవాన్ని జరుపుతూనే ఉన్నారు. సంస్కరణ వాద ,ఆర్థిక వాద ధోరణుల వల్ల భారత కార్మిక వర్గము రాజకీయ స్వభావాన్ని కోల్పోవడం మాత్రమే కాకుండా అనేక చీలికలకు గురి అయింది.దీనికి భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీల చీలికలు వర్గసామరస్య విధానాలే ప్రధాన కారణాలుగా ఉన్నాయి . ఈ బలహీనతల నుండి బయటపడకుండా భారత దేశంలో కార్మిక వర్గం వర్గ చైతన్య పూరితమైన శ్రామిక వర్గ ఉద్యమంగా సంఘటితం కావడము సాధ్యం కాదు. బలమైన శ్రామిక ఉద్యమం బలోపేతం చేయడానికి ఎంతో సుదీర్ఘమైన పట్టుదలతో కూడిన విప్లవకర శ్రామిక వర్గ ఐక్యతను అభివృద్ధి చేయవలసి ఉన్నది. దేశంలో కమ్యూనిస్టు కార్మిక ఉద్యమాలు బలహీనపడడంతో కాంగ్రెస్ బీజేపీ ప్రభుత్వాలు కార్మిక వర్గంపై దోపిడీ అణచివేత మరింత తీవ్రం చేసినారు. ప్రత్యేకించి మతోన్మాద రాజకీయాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం శ్రామిక వర్గంపై పెట్టుబడిదారుల దోపిడీ అణిచివేతకు మద్దతు చేస్తున్న విధానాలు క్రూరమైనవి. 8గంటల పని దినాన్ని రద్దుచేసి 12 గంటలకు మార్చడం, వేతనాల కోతలు, సమ్మె నిషేధం, ప్రభుత్వ కంపెనీలను ప్రైవేట్ పరం చేయడం, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక వర్గ చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లుగా మూడు వ్యవసాయక చట్టాలుగా మార్చడం లాంటి శ్రామిక వర్గ వ్యతిరేక చట్టాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్న దోపిడీ అణచివేత లకు వ్యతిరేకంగా శ్రామిక వర్గం ఐక్యంగా సమరశీల పోరాటానికి సిద్ధం కావలసిన అవసరాన్ని నేటి మేడే పోరాట దినం గుర్తు చేస్తున్నది. శ్రామిక ప్రజల దోపిడీకి అణిచివేతకు, మానవ సమాజం ఎదుర్కొంటున్న సకల ఆర్థిక రాజకీయ సాంస్కృతిక సమస్యలకు మూల కారణంగా వున్న పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మూలించి సోషలిస్ట్ సమాజ నిర్మాణానికి కార్మిక వర్గం సంసిద్ధం కావాలనే మేడే చారిత్రక పిలుపును శ్రామిక వర్గం ఎత్తి పట్టాలి.

## కాగజ్‌నగర్‌లో ప్రారంభమైన
# వేసవి బాక్సింగ్ శిక్షణ శిబిరం



**కాగజ్‌నగర్, ఏప్రిల్ 30 (నినాదం) :** యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో కుమురం భీం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి బాక్సింగ్ శిక్షణ శిబిరం గురువారం కాగజ్‌నగర్‌లో ఘనంగా ప్రారంభమైంది. పట్టణంలోని ఎఫ్ కాలనీ, సిర్‌సిల్క్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగీర్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఏప్రిల్ 30 నుండి మే 31 వరకు నెల రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. యువత శారీరక దృఢత్వంతో పాటు ఆత్మరక్షణ విద్యల్లో ప్రావీణ్యం సంపాదించేందుకు బాక్సింగ్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిష్ణాతులైన కోచ్‌లు సాయి కుమార్, శివ, వంశీ, రాజశేఖర్‌లు క్రీడాకారులకు మెళకువలు నేర్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముర్ల మధు, ఉపాధ్యక్షుడు జయేందర్, బాక్సింగ్ చైర్మన్ శివ నాయర్, కార్యదర్శి మధురై శేఖర్ పాల్గొన్నారు. అలాగే అసోసియేషన్ సభ్యులు అల్లాడి రాజు, అబ్బాస్ ఖాన్, వాసీమ్, రాకేష్ తదితరులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. స్థానిక యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి..



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన రాగాల సాంబయ్య(55) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుని కుమారుడు రాగాల వంశీ తెలిపిన వివరాల ప్రకారం సాంబయ్య ఇంటి వద్దనే ఉండి పనులు చేసుకుంటూ ఉండేవాడని, తనుగుల సబ్ స్టేషన్ లో నైట్ వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తూ ఉండేవాడు. గురువారం ఇంటిముందు చనిపోయి ఉన్నాడని, ముక్కు నుండి రక్తం కారిన ఆనవాళ్లు ఉన్నాయని బాధితుడు పేర్కొన్నాడు. సాంబయ్య తో ఉదయం వేళ నాగారం ప్రభాకర్ తో మాట్లాడినట్టు గాజర్ల లక్ష్మీ అనే మహిళ ఆ వ్యక్తిని చూసినట్లు పేర్కొన్నారు. తన తండ్రి మృతి పట్ల అనుమానం వ్యక్తం చేయడంతో బాధితుడు వంశీ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంబీబీఎస్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న డాక్టర్ తేజస్విని మంజు నీల



**హుజూర్ నగర్ ఏప్రిల్ 30 (నినాదం) :** సావిత్రి బాయి పూలె ఆలోచన విధానాన్ని పునికి పుచ్చుకొని నేడు ఎస్ వి ఎస్ మెడికల్ కాలేజీ మహాబుబ్ నగర్ లో తన ఎంబీబీఎస్ గ్రాడ్యువేషన్ విజయవంతంగా పూర్తి చేసుకొని కన్వర్కేషన్ సర్టిఫికెట్ అందుకున్న విద్య కుసుమం చెన్నాయి పాలెం గ్రామం, మట్టంపల్లి మండలం ఉమ్మడి నల్గొండ జిల్లా బంజార నాయకుడు భూక్యా మంజీ నాయక్, మాజీ జడ్పిటిసి నీలావతి ల ముద్దుల ఏకైక కుమార్తె డాక్టర్ తేజస్విని పలువురు అభినందించి మాట్లాడుతూ భవిష్యత్తు లో ఇంకా ఉన్నత విద్యను అభ్యశించి హుజూర్ నగర్ నియోజక వర్గం ప్రాంత ప్రజలకు మరిన్ని,సేవలు అందించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.





## పదో తరగతి ఫలితాల్లో..
# చైతన్య విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం
### 574 మార్కులతో పాఠశాల టాపర్గా నిలిచిన రాజనందిని





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ ముగ్దుంనగర్‌లోని చైతన్య విద్యానికేతన్ పదో తరగతి విద్యార్థులు ప్రభుత్వం విడుదల పదో తరగతి వార్షిక పరీక్ష చేసిన ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పదో తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని పాఠశాల చైర్మన్ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి వర్షాలు వార్షిక పరీక్షా ఫలితాలలో రాజనందిని 574/600 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారని,హెప్సిబా 565/600 మార్కులతో పాఠశాల ద్వితీయశ్రేణి టాపర్గా నిలవడంతో పాటు కె. వైష్ణవి: 563/600 మార్కులు సాధించి తృతీయశ్రేణి టాపర్గా నిలిచారని వివరించారు. వారితోపాటు రుద్రాక్ష్ కుమార్ గుప్త 560/600 మార్కులు సాధించగా ,కె. డిస్నిక: 556/600,టి. దీప్తి: 554/600,సాధించి పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత పెంచారని శివరాత్రి యాదగిరి ఆనందం వ్యక్తం చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీస్సులు అందజేశారు. 500లకు పైగా మార్కులను 23మంది విద్యార్థులు సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు.ఈ సందర్భంగా శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు .

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 1 మే 2026


## ఆటో యూనియన్ విజేతగా మైసయ్య



**పాలేరు ఏప్రిల్ 30( నినాదం):** కూసుమంచి-నేలకొండపల్లి ఆటో అడ్డా యూనియన్ ఎన్నికలలో మైసయ్య విజేతగా నిలిచారు. గురువారం ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. ఎన్నికలలో వడ్లమూడి మైసయ్య, నామవరపు వెంకన్న,లు అధ్యక్ష పదవి కి పోటీ పడ్డారు. మొత్తం 74 ఓట్ల కు గాను 62 ఓట్లు పోలైయ్యాయి. వాటిలో మైసయ్య కు 39, వెంకన్న కు 23 ఓట్లు వచ్చాయి. 16 ఓట్లు మెజార్టీ తో అద్యక్షుడు గా మైసయ్య విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి వడ్లమూడి నాగేశ్వరరావు, జానీభాషా లు ప్రకటించారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసు వీరబాబు, బల్లి వెంకన్న, . బత్తుల రాజు, ఓర్పు వెంకన్న. బల్లి ఉపేందర్, బొజ్జ ఉపేందర్.దూదిపాల వెంకట్, వడ్లమూడి గోపి,ఎడపల్లి నాగేశ్వరరావు,గడ్డం నరేష్, మెలుగూరి మహేష్, దారేపల్లి శ్రీకాంత్, తేజావత్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రి పంపిణీ..



**పాలేరు ఏప్రిల్ 30( నినాదం):** నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో ఒకటో తరగతి నుండి ఐదవ తరగతి వరకు గల విద్యార్థినీ, విద్యార్థులకు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి కి చెందిన మచ్చ నాగరాజు, గాయత్రి ల ఐదవ వివాహ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులకు సమ్మర్ వేకెషన్ క్లాసులకు ఉపయోగపడే విదంగా వారి ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, షార్ప్నర్స్, ఏరైసర్ లు పంపిణీ చేసారు. నాగరాజు హైదరాబాద్ లోని డీపెన్ ఏఐ సాఫ్ట్వేర్ కంపెనీ లో సాఫ్ట్వేర్ ఉద్యోగి గా పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ నాగరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే "ఉజ్వల భవిష్యత్" ఉంటుందని చదువుతో విద్యార్థులు ఎల్లలు దాటవచ్చని చిన్నవయసు నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని తెలియజేసారు. ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కల నరేష్, బీజేపీ మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, ది రిహాబిలిటేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్, ఉత్తమ విద్యాసేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, బొడ్డు ఉషా, తదితరులు పాల్గొన్నారు.

## 10 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభా జక్కుల శివకుమార్‌కు సన్మానం



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 30 నినాదం:** ఉమ్మడి వరంగల్ జిల్లా అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు గిరబోయిన రాజయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ప్రోత్సహించే కార్యక్రమం నిర్వహించారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి జక్కుల కవిత--నాగరాజ్ దంపతుల కుమారుడు జక్కుల శివకుమార్‌ను ఘనంగా సన్మానించారు.
జడ్పీహెచ్ఎస్ గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న శివకుమార్, పదవ తరగతి పరీక్షల్లో 561 మార్కులు సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానం పొందడం గర్వకారణమని సంఘం నాయకులు పేర్కొన్నారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించిన శివకుమార్ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాడని అభినందించారు.
ఈ సందర్భంగా ముల్కనూర్ యాదవ సంఘం తరపున విద్యార్థికి శాలువా కప్పి, ప్రశంసా పత్రం అందించి సత్కరించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నందిమల్ల గ్రామంలో గ్రామ సభ



**అమరచింత, ఏప్రిల్ 30, (నినాదం):** అమరచింత మండలం నందిమల్ల గ్రామంలో గురువారం అధికారులు సర్పంచ్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ స్వాతి హాజరయ్యారు. డ్రగ్స్ సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు ఎస్ఐ అవగాహన కల్పించారు. గ్రామంలో మంచినీటి సమస్య గురించి చర్చించారు.అలాగే విద్యుత్ సమస్యల గురించి మాట్లాడారు. గ్రామస్తులు ఆరుబయట మలవిసర్జనకు స్వస్తి పలికి అందరూ ఇంట్లో నిర్మించిన మరుగు దొడ్లు వాడాలని గ్రామసభలో తీర్మానం చేశారు.అలాగే వాటర్ ఇంట్లో సరిపడ నిండిన తరువాత గేట్ వాల్ ఆఫ్ చేసి ,ఇతరులకి ఉపయోగానికి సహాయపడుతాయని సూచించారు.యువత ఆదుకోవడానికి గ్రౌండుకి సహకరించాలని కోరారు.వారి కోరిక మేరకు. ఆదుకోవడానికి క్రీడా మైదానం కు ఏర్పాటుకు కృషి చేస్తామని సర్పంచ్ రాజేందర్ రెడ్డిడి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు అంగన్వాడీ ఆశా వర్కర్లు, లైనమెన్ లు గ్రామ పెద్దలు ,యువకులు పాల్గొనారు.

## పారదర్శకంగా అక్రిడిటేషన్లు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 30(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఎటువంటి జాప్యం లేకుండా, అత్యంత పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని కమిటీని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని, ముఖ్యంగా జి.ఓ. నెం. 252లో పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం దరఖాస్తులను పరిశీలించాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ల జారీలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి పరిశీలన చేపట్టి నిజాయితీతో పనిచేసే జర్నలిస్టులకు మాత్రమే గుర్తింపు కార్డులు అందేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమాజ హితం కోసం శ్రమిస్తున్న మీడియా ప్రతినిధుల సేవలను ప్రభుత్వం గౌరవిస్తుందని, వారికి అందించాల్సిన సౌకర్యాల విషయంలో రాజీ పడబోమని ఆయన తెలిపారు.

# విజయాల 'రాధిక'

- -పది ఫలితాల్లో విద్యార్థుల అఖండ విజయం!
- -586 మార్కులతో కల్పితరెడ్డి రికార్డు!
- -45 మందికి పైగా విద్యార్థులకు 500పైగా మార్కులు!
- -మణుగూరు గడ్డపై విద్యా శిఖరంగా ఖ్యాతి
- -రికార్డులు నమోదులో రాధిక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సంచలనం!







**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 30(నినాదం):** తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మణుగూరు, ఏడూళ్ల బయ్యారంలోని రాధిక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు మేటి ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. మణుగూరు గడ్డపై విద్యా శిఖరంగా నిలుస్తూ, జిల్లా స్థాయి మార్కులతో పాఠశాల ఖ్యాతిని గగనమంత ఎత్తుకు తీసుకెళ్లారు. ఈ ఫలితాల్లో పాఠశాలకు చెందిన లింగాల కల్పితరెడ్డి 586/600 మార్కులతో రికార్డు సృష్టించగా, జి. నక్షత్ర కృతి 577, బి. ధనలక్ష్మి 576, పి. మురళీకృష్ణ 572, సాయి సుజిత్ 572, శామయల్ 564, మహమ్మద్ పాషా 564, అశ్వత్ సాయి 564, మరియు డి. హరిణి 560 మార్కు లతో అత్యున్నత ప్రతిభను కనబరిచారు. ఒక్కరు ఇద్దరు కాదు, ఏకంగా 45 మందికి పైగా విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. క్రమశిక్షణ, కృషితోనే విజయం సాధ్యం: రాధిక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి విద్యార్థుల ఈ అఖండ విజయంపై రాధిక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ, మరియు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ అద్భుతమైన మార్కులు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను పదును పెట్టేందుకు పాఠశాలలో ప్రత్యేక అధ్యయన ప్రణాళికలు, అదనపు తరగతులు క్రమ శిక్షణతో కూడిన బోధనా పద్ధతులను అమలు చేస్తున్నామని యాజమాన్యం తెలిపింది. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**మిన్నంటిన సంబరాలు..**
ఫలితాలు వెలువడిన తరుణంలో పాఠశాల ప్రాంగణంలో సంబరాలు మిన్నంటాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సిహెచ్. జయ సింహారెడ్డి, జి. సంపత్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ ఎం.నరేష్, సాజమాన్ వర్మ, కోఆర్డినేటర్లు ఉషా, కీర్తి, హిమబిందు మరియు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. తమ పిల్లలను ఇంతటి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందాన్ని తల్లిదండ్రులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## రాహుల్‌కు పలువురు ఘన నివాళులు



**అశ్వాపురం, ఏప్రిల్ 30 (నినాదం):** మండల పరిధిలోని మామిళ్లవాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బొర్రా శ్రీను కుమారుడు బొర్రా రాహుల్ ఇటీవల మృతి చెందగా, గురువారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోడాలి వెంకటేశ్వరరావు, సుబ్రమణ్య ఫెర్టిలైజర్స్ అధినేత సోమ వెంకటరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొడియం బాలరాజు పాల్గొన్నారు. అదేవిధంగా జర్నలిస్టులు రెడ్డి మహేష్, తూము సత్యనారాయణ, గద్దల ఏడుకొండలు, పగడాల రామిరెడ్డి తదితరులు హాజరై రాహుల్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారికి ధైర్యం చెప్పారు...

## మండల కమిటీ ఆధ్వర్యంలో చావా కిరణ్ కు ఘన సన్మానం



**పాలేరు ఏప్రిల్ 30( నినాదం):** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నేలకొండపల్లి మండల ముఠాపురం గ్రామానికి చెందిన చావా కిరణ్ కుమార్ నియమితులైన సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చావా కిరణ్ కి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చావా కిరణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర పార్టీ బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా రైతాంగ సమస్యలపై సమశీల పోరాటం చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలను కోరారు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం మండలంలోని మండలంలోని పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు,పాగర్తి సుధాకర్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు పార్టీ సీనియర్ నాయకులు భవనాశ దుర్గారావు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లు మల్లబోయిన గోవిందరావు బాజా రామకృష్ణ కిసాన్ మండల అధ్యక్షులు పుట్టా సత్యనారాయణ బిజెపి సీనియర్ నాయకులు సూర్య పల్లి జ్ఞాన రత్నం గల్లా చక్రపాణి కొండా హర్షవర్ధన్ కట్ట అప్పారావు కందరబొయిన గోపి తుపాకుల సతీష్ తంగిళ్ళ సతీష తదితరులు పాల్గొన్నారు.

## శివుడు విగ్రహాన్ని ఆవిష్కరించిన మొవ్వ రామకృష్ణ శేషగిరి



**పాలేరు ఏప్రిల్ 30( నినాదం):** నేలకొండపల్లి లోని హిందూ స్మశానవటిక లో ఈరోజు మొవ్వ కుటుంబరావు, సీతమ్మ గార్ల జ్ఞాపకార్థంగా వారి కుమారులు మొవ్వ రామకృష్ణ, శేషగిరి శివుని విగ్రహన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా హిందూ స్మశానవాటిక రూపకర్త కీర్తి శేషులు పొట్లూరి సుబ్బారావు విగ్రహాన్ని కమ్మసేవాసమితి ఆధ్వర్యంలో సూరపనేని ప్రసాద్, రామకృష్ణలు మరియు కర్నాటి శంకర్రావు, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తలశిల రాధాకృష్ణ, కోనేరు కిశోర్, ఎటుకూరి రామారావు, కొల్లి హరీష్,చవలం ప్రవీణ్,గూడవల్లి బ్రహ్మం, రమేష్, పాలడుగు ప్రసాద్, గ్రామపంచాయతీ సభ్యులు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు కడియాల,నగేష్ట దితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ప్రారంభించిన ఏఐసీసీ సెక్రటరీ సంపత్‌కుమార్




**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 30 (నినాదం):** జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గంలో ఎర్రవల్లి చివరస్త మానవపాడు అల్లంపూర్ చౌరస్తా అలంపూర్ పట్టణం శాంతినగర్ పట్టణం ఐజ మండల పరిధిలోని ప్రధాన కూడలల్లో మున్సిపాలిటీ కేంద్రంలో వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహం తీర్చడానికి ఎస్ ఏ ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఏఐసీసీ సెక్రటరీ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్సీ సంపత్ కుమార్ దాదాపు 20 కి పైగా చలి వేంద్రాల ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. చలివేంద్రాల దగ్గర ఈ వేసవికాలం అంతా కూడా మజ్జిగ పంపిణీ ఉంటుందని ఎండ తాకిడి నుంచి ప్రజలు తమను తాము రక్షించుకోవాల్సిందిగా వారికి సూచిస్తూ ప్రజా శ్రేయస్సుకు ప్రజాసేవకు ఎల్లవేళలా ముందుంటానని సంపత్ కుమార్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, అయిజ సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ సంగపురం రాముడు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు కౌన్సిలర్ మద్దిలేటి, పట్టణ అధ్యక్షులు జయన్న, ఏ క్లాస్ పురం నరసింహారెడ్డి , ఐజ మండల గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి



**హుజూర్ నగర్ ఏప్రిల్ 30 (నినాదం):** మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో జె కే బ్యూటీ పార్లర్ మరియు బోటిక్ షాపును కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి కాల్వపల్లి తండా సర్పంచ్ సక్రు నాయక్ ప్రారంభించారు. అనంతరం కిషోర్ రెడ్డి మాట్లాడుతూ చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వసక్తితో ఎదగడం ముఖ్యమని నలుగురికి ఉపాధి అవకాశం కల్పించి జీవించడంలో ఆనందం ఉంటుందని తెలిపారు. ప్రొప్రైటర్ జ్యోతి కృష్ణ మాట్లాడుతూ మావద్ద మొహంది ఆల్ టైప్ ఆఫ్ ఫేస్ సేల్స్ ఆల్ టైప్ ఆఫ్ మేకప్ సారీ ఫ్రీ ప్రింటింగ్ ఎంగేజ్మెంట్ తాంబూలాలు మేకింగ్ అండ్ రిటర్న్ లభించునని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మండల నాయకులు బంధువులు స్నేహితులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి



**వెల్దుర్తి , ఏప్రిల్ 30 (నినాదం):** విద్యుత్ షాక్ తగిలి చికిత పొందుతూ ఓ రైతు మృతి చెందిన సంఘటన వెల్దుర్తి మండల పరిధిలోని కుకునూరు గ్రామంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన రైతు గ్యారెల్ల పోచయ్య 50 ఈనెల 27న తన వ్యవసాయ పొలం వద్ద బోరు మోటారు నడవకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ వద్ద బోరు మోటార్కు విద్యుత్ సరఫరా కోసం మనమతులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగలడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ రైతు పోచయ్య గురువారం మృతి చెందారు. మృతుని భార్య పోచమ్మ, ఇద్దరు కుమారులు, ఓ కూతురు, ఉండగా అందరి వివాహాలు జరిగినట్లు, గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ షాక్ తో రైతు మృతి, చెందడంతో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది

## మేడే దినోత్సవ వేడుకలకు...

## పెద్ద ఎత్తున హాజరుకండి

**-మే డే వాల్ పోస్టల్ ఆవిష్కరణ**


**-సిఐటియు జిల్లా నాయకులు శివ నారాయణ.**




**జవహర్ నగర్, ఏప్రిల్ 30 (నినాదం):** మేడే దినోత్సవ వేడుకలకు జవహర్ నగర్ పరిధిలోని కార్మికులు, యువకులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున హాజరుకావాలని సిఐటియు జిల్లా నాయకులు శివ నారాయణ పిలుపునిచ్చారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శివ నారాయణ హాజరై మాట్లాడుతూ మేడే సందర్భంగా జవహర్ నగర్ లోని సబ్బండ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మేడే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకొని మే డే స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. మేడే దినోత్సవం కార్మికులకు ముఖ్యమైన పండుగ లాంటిదని ఇలాంటి వేడుకను కనీ విని ఎరగని రీతిలో నిర్వహించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కర్నే సురేందర్, సిఐటియు నాయకులు నాగేశ్వర్, బీసీ డబ్ల్యూ జిల్లా నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### కాల్వలక్ష్మీ నరసింహస్వామిని

## దర్శించుకున్న శ్రీహరి రావు



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 30(నినాదం):** నిర్మల్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాల్వ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరిరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ ధర్మకర్తల మండలి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ చైర్మన్ అంగూర్ మహేందర్‌తో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించిన శ్రీహరిరావు, క్షేత్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీహరిరావు వెంట నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కొట్టే శేఖర్, సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి , కాల్వ ఆలయ మాజీ చైర్మన్ ఇప్ప నర్సారెడ్డి పాల్గొన్నారు. వారితో పాటుగా పాలక మండలి సభ్యులు సూర నవీన్, గుమ్ముల నరసయ్య, పూదరి శివ, గట్టు కాశీనాథ్, ఉప సర్పంచ్ కడ తల హరికృష్ణ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**తొర్రూరు, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ బూస అశోక్, నాంచారి మదూరు సర్పంచ్ బంగారు రమేష్ లు అన్నారు.ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నాంచారి మదూరు గ్రామంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై ఎక్సైజ్ సీఐ, సర్పంచులు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మాదవ ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు.

